ప్రజాశక్తి

బుధవారం 24 ఏప్రిల్ 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి

పోస్టల్ బ్యాలెట్‌కు ప్రత్యేక అవకాశం

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్ కుమార్

కలెక్టర్ వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సంబంధిత ఓటర్లు అందరూ ఉపయోగించుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని అనంతపురం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥వి.వినోద్‌కుమార్ తెలియజేశారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, సర్వీస్ ఓటర్లపై పలు విషయాలను వెల్లడించారు. ఎన్నికలలో

మిగతా 3లో

ఐదోరోజు నామినేషన్ల జోరు

ప్రజాశక్తి-అనంతపురం

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల దాఖలుకు గడువు ముగింపునకు సమయం దగ్గరపడుతున్న కొద్ది నామినేషన్ల జోరు పెరుగుతూపోతోంది. అనంతపురం జిల్లాలో మంగళవారం ఒక్క రోజే 50 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో అనంతపురం పార్లమెంటుకు రెండు నామినేషన్లు దాఖలవగా, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు 48 నామినేషన్లు పడ్డాయి. ఇక వ్యక్తుల వారీగాచూస్తే మొత్తం 48 మంది నామినేషన్లు వేసిన వారిలోనున్నారు. ఇందులో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోనే 14 నామినేషన్లు పడ్డాయి. రాయదుర్గంకు ఐదు, ఉరవకొండకు ఏడు, గుంతకల్లుకు మూడు, తాడిపత్రికి రెండు, శింగనమలకు ఐదు, కళ్యాణదుర్గం ఆరు, రాప్తాడు ఎనిమిది నామినేషన్లు పడ్డాయి. సత్యసాయి జిల్లాలో చూసినప్పుడు హిందూపురం పార్లమెంటుకు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక నియోజకవర్గాల వారీగా చూస్తే మడకశిర అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదు, హిందూపురం మూడు, పెనుకొండ ఐదు, పుట్టపర్తికి ఐదు, ధర్మవరం మూడు, కదిరి అసెంబ్లి నియోజకవర్గానికి రెండు నామినేషన్లు పడ్డాయి. మొత్తంగా 23 నామినేషన్లు అసెంబ్లీ నియోజకవర్గానికి దాఖలయ్యాయి.

డ్రోన్లకు డిమాండ్..!

- ఎన్నికలు, పెళ్లిళ్లతో గిరాకీ
- కెమెరా, వీడియో గ్రాఫర్లకు కూడా..

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఒకవైపు ఎన్నికలు, మరోవైపు పెళ్లిల సీజన్ కావడంతో ఫొటో, వీడియో గ్రాఫర్లతోపాటు డ్రోన్లకు పెద్దఎత్తున డిమాండ్ ఏర్పడింది. జిల్లాలో ఇవి దొరక్కపోవడంతో బయట నుంచి కూడా తెప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో వాటి బాడుగ ధరలు కూడా మూడింతలకుపైగా పెరిగాయి. అంత పెరిగినా దొరకడం

కూడా సమస్యగానే ఉంది.

300కుపైగా డ్రోన్లు బుక్

ప్రత్యేకమైన సందర్భాల్లో జరుగుతున్న ఘటనలను చిత్రీకరణ చేయడానికి ఫొటోలు, వీడియోలతోపాటు, ఇప్పుడు డ్రోన్ల ద్వారా చిత్రీకరణ పెరిగింది. జ్ఞాపకాలుగా దీన్ని పదిలపరచుకోవడానికి చిత్రీకరించడం జరుగుతూ ఉంటుంది. మంగళవారం నాడు జిల్లాలో పెద్దఎత్తున ఎన్నికల నామినేషన్లు, పెళ్లిళ్ల ఉన్నాయి. వీటిని చిత్రీకరించేందుకు డ్రోన్లు పెద్దఎత్తున బుక్ అయ్యాయి. అనంతపురం జిల్లాలో ఏకంగా 300లకుపైగా డ్రోన్లు బుక్ అయినట్టు అనధికారిక అంచనా. వీటికి బాడుగలు కూడా ఇంతక ముందు వరకు రూ.6000 రోజుకు ఉన్నది ఇప్పుడు రూ.30 వేల వరకు పెరిగింది. ఇంత ధరను చెల్లించి అయినా వాటిని బాడుగకు తీసుకుంటూ ఉండటం గమనార్హం.

నేడు భారీ ఎత్తున నామినేషన్లు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేడు పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు కానున్నాయి. అనేక నియోజకవర్గాల్లో భారీ జనసమీకరణతో నామినేషన్లు దాఖలు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారీగా నామినేషన్లు వేస్తున్న నాయకులు చూసినప్పుడు ఉరవకొండలో టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ వేయనున్నారు. రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు, శింగనమలలో బండారు శ్రావణిశ్రీ నామినేషన్లు భారీగా వేయనున్నారు. అనంతపురం టిడిపి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్, పార్లమెంటు అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ పెనుకొండలో సవితమ్మ, తాడిపత్రిలో వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు నామినేషన్లు వేయనున్నారు. ఈ జనసమీకరణకు కూడా డ్రోన్లను బుక్ అయినట్టు తెలుస్తోంది.

ఫొటో, వీడియో కెమెరాలకూ డిమాండే

ఫొటో, వీడియో కెమెరాలకు విపరీమైన డిమాండ్ ఏర్పడింది. ఎన్నికలు, పెళ్లిళ్ల రెండు కలసి రావడంతో వీటిని ముందుగానే బుక్ చేసుకున్నారు. ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. బాడుగ ధరలు అమాంతంగా పెరిగాయి. ముఖ్యంగా నామినేషన్ల కవరేజీకి కోసం ప్రత్యేకంగా కొంతమంది కొత్త కెమెరాలను సైతం కొనుగోలు చేసినవారున్నారు. తమకంటే ఒక కెమెరామెన్లను పూర్తి ఎన్నికల వరకు నియమించుకుని ఎక్కడికెళ్లినా తీసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

నేటి నుంచి

వేసవి సెలవులు

వార్త 2లో

సంచలనాల కేంద్రం

తాడిపత్రి

వార్త 5లో

ఆదరించండి

అండగా ఉంటా

వార్త 8లో

ఇండియా వేదిక అభ్యర్థి నామినేషన్ దాఖలు

- వేలాదిగా తరలొచ్చిన ఇండియా వేదిక మద్దతుదారులు
- సిపిఐ అభ్యర్థిగా జాఫర్ నామినేషన్

ఆర్ఒకు నామినేషన్ పత్రాన్ని అందిస్తున్న ఇండియా వేదిక అభ్యర్థి జాఫర్

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇండియా వేదిక ఉమ్మడి అభ్యర్థిగా సిపిఐ జాఫర్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ఉదయం వేలాదిగా తరలొచ్చిన ఇండియావేదిక మద్దతుదారుల కోలాహలం నడుమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. అంతకుముందు నగరంలో కృష్ణ కళామందిర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎర్రజెండాలను పట్టుకుని కమ్యూనిస్టు అభిమానులు ర్యాలీలో ముందుకు నడిచారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. అభ్యర్థి జాఫర్‌తో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.రాంభూపాల్, మాజీ మంత్రి సాకే శైలజానాథ్, కాంగ్రెస్ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి పాలమల్లి తదితరులు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇండియా వేదిక

మిగతా 3లో

'పురం'లో కూటమికి బిగ్ షాక్.!

- స్వతంత్ర అభ్యర్థిగా స్వామి పరిపూర్ణానంద నామినేషన్
- బిజెపి సభ్యత్వానికి రాజీనామా

నామినేషన్‌ను అందజేస్తున్న స్వామి పరిపూర్ణానంద

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమికి బిగ్ షాక్ తగిలింది. బిజెపి టికెట్ ఆశించి భంగపడిన స్వామి పరిపూర్ణానంద ముందుగా చెప్పనట్టుగా హిందూపురం అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తూ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అభిషేక్‌కుమార్‌కు సమర్పించారు. నామినేషన్‌కు ముందు బిజెపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పరిపూర్ణానంద ప్రకటించారు. నామినేషన్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను బిజెపి రెబల్ అభ్యర్థి కాదని స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని స్పష్టం చేశారు. గత ఆరు నెలలుగా తాను హిందూపురంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించానని తెలియజేశారు. ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకే బిజెపి నుంచి హిందూపురం టికెట్ ఆశించానన్నారు. కూటమి అధిష్టానంలో కొందరు పెద్దలు తమ స్వార్థంకోసం తనకు టికెట్ దక్కనివ్వకుండా చేశారన్నారు. హిందూపురం అభివద్ధే లక్ష్యంగా పోటీలో ఉంటానన్నారు. హిందూపురం అభివృద్ధికి సంబంధించి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలో విడుదల చేస్తానన్నారు. హిందూపురం ప్రజలు తనను గెలిపిస్తారని పూర్తి విశ్వాసంతోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తెలియజేశారు.

ఉపాధి పనుల పరిశీలన

బెలుగుప్ప : మండల పరిధిలోని గంగవరం, దుద్దేకుంట, శీర్పి గ్రామాల్లో చేపట్టినఉపాధి పనులను ఎంపిడిఒ సుబ్బరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో ఉదయం 6 నుంచి 10 గంటల వరకూ మాత్రమేఉపాధి పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సూర్యప్రకాష్, నాగేంద్రప్ప, విజయ్‌కుమార్, అరవింద్, ఫీల్డ్ అసిస్టెంట్లు వినోద్‌కుమార్, మహేంద్ర, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

అనంతపురం : నగరంలోని 10వ డివిజన్‌కు చెందిన పలువురు వైసిపి నాయకులు పోతుల లక్ష్మీ నరసింహులు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా దాదాపు 50 మందికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు రమణారెడ్డి, నాయకులు నాగరాజు, పెద్దన్న, మధు, భార్గవ్, రామంజీ, పెద్దన్న, కుళ్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు

గుత్తి : గుత్తి ఆర్ఎస్ లోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని మంగళవారం పలువురు అభినందించారు. ఆర్ఎస్ లో నివాసం ఉండే షేక్ మహబూబ్ వలి, దిల్షాద్ దంపతుల కుమార్తె నస్రీన్ ఫాతిమా పది ఫలితాల్లో 536 మార్కులు సాధించింది. దీంతో వైసీపీ జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, 8వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి బళ్లారి హరినాథ్‌రెడ్డితో పాటు పలువురు విద్యార్థిని ఇంటికి వెళ్లి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ఐసి హరినాథ్‌రెడ్డి, సునీల్, అబ్దుల్, వలి, పవన్, కిరణ్, తాజ్, ప్రశాంత్ (డాడీ), చిన్నా, నాగేంద్ర, రాజు, హరి, కౌన్సిలర్లు వి.వరదరాజులు, అరవింద్‌బాబు పాల్గొన్నారు.

పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు

గుత్తి : మండలంలోని పూలకుంట గ్రామం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముందుగా సరస్వతి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుడు డి. శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివి ముందుకెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో కష్టపడి చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన 'జాప్' నాయకులు

అనంతపురం : కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినోద్‌కుమార్‌ను జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో మీడియా చాలా ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికలు సజావుగా జరగాలంటే పోలీసులు, అధికారులకు వారధిగా మీడియా రంగం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాప్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రయాదవ్, నాయకులు జైపాల్, సుధాకర్, ఫొటో జర్నలిస్టు శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కవాతు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో అనంతపురం రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఇందులో భాగంగా కామారుపల్లి, కొడిమి, నరసనాయునికుంట గ్రామాల్లో కవాతు నిర్వహించి ప్రశాంతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఆహార అలవాట్లు, పనిఒత్తిడితోనే గుండెజబ్బులు

ప్రజాశక్తి-అనంతపురం

మనిషి ఆహార అలవాట్లు, పని ఒత్తిడితోనే గుండె సంబంధిత జబ్బులు అధికమవుతున్నాయని జెఎన్‌టియు ఉపకులపతి జి.వి.ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఇంజినీరింగ్ కళాశాలలోని 3వ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అనంతపురం కిమ్స్ సవీర ఆసుపత్రి సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి వల్ల గుండె సమస్యలు వస్తున్నాయన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానవ శరీరం ఒక అద్భుతమైన సృష్టి అన్నారు. ఫిజికల్‌గా, మెంటల్, సోషియల్, అధ్యాత్మికంగా ప్రతి ఒక్కరూ ఫిట్‌గా ఉండాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం తప్పనిసరిగా చేయాలని సూచించారు. కిమ్స్ సవీరా ఆసుపత్రి డాక్టర్ ఎస్.బాలకిషోర్ మాట్లాడుతూ

జెఎన్‌టియు విసి జివిఆర్.శ్రీనివాసరావు

బిపి పరీక్ష చేయించుకుంటున్న జెఎన్‌టియు ఉపకులపతి జి.వి.ఆర్.శ్రీనివాసరావు

ప్రస్తుతం మానవాళిలో 60 నుంచి 65 శాతం మంది గుండె సమస్యలతో మరణిస్తున్నారన్నారు. ముఖ్యంగా యువతీ, యువకులకు గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లు పాటించాలన్నారు. ధూమపానం వల్ల కూడా గుండె సమస్యలు వస్తున్నాయని తెలిపారు. వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, గుండె నొప్పి, ఛాతీనొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట కలగడం, ఛాతీలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్ల వాపు రావడం, చమటలు పట్టడం వంటి వైద్య పరీక్షలను వైద్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సి.శశిధర్, కిమ్స్ సవీరా ఆసుపత్రి వైద్యులు రామప్రసాద్, సవేరా మేనేజర్ హెచ్.శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ ఎస్.వి.సత్యనారాయణ, కోఆర్డినేటర్ జి.మమత, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, నీరజ, బాలనరసయ్య, భువనవిజయ, డి.విష్ణువర్ధన్, అరుణ, ఎం.రామశేఖర్‌రెడ్డి, కెఎఫ్.భారతి, కళ్యాణిరాధా, దిలీప్‌కుమార్, అజిత, డి.ఆర్.శ్రీనివాసన్, స్పోర్ట్స్ కౌన్సిల్ జోజిరెడ్డి, డి.ఆర్‌లు బి.దుర్గాప్రసాద్, రంగానాయక్, శ్యాంబాబు, శివలింగారావు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై దృష్టి

పెద్దవడుగూరు : శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సీఐ రోషన్, ఎస్ఐ ముత్యాలశ్రీనివాసులు తెలిపారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలందరూ స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎవరైనా గ్రామాల్లో డబ్బులు పంపిణీ చేస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

జై భారత్ నేషనల్ పార్టీలో చేరిన ఆకుల రాఘవేంద్ర

కండువా కప్పుతున్న లక్ష్మీనారాయణ

అనంతపురం : విద్యార్థి, యువజన ఉద్యమ నేత ఆకుల రాఘవేంద్ర జై భారత్ నేషనల్ పార్టీలో చేరారు. ఈమేరకు మంగళవారం విశాఖపట్నంలోని ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వివి.లక్ష్మీనారాయణ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆకుల రాఘవేంద్ర విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారన్నారు. అలాంటి వ్యక్తి పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.

'పది' ఫలితాల్లో 'శ్రీ జ్ఞాన సరస్వతి' ప్రతిభ

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న శ్రీ జ్ఞాన సరస్వతి పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన శ్రీధర్ 554, నాఘ రోహిత్ 551, సుమియా 547, లాస్య 544, చంద్రిక 544 మార్కులు సాధించారు. అలాగే 500కుపైగా 11 మంది సాధించాలని కరస్పాండెంట్ యువి శ్రీవత్సకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

శ్రీధర్ 554

నాగరోశిత్ 551

సుమియా 547

లాస్య 544

విద్యతోనే బంగారు భవిష్యత్తు

వజ్రకరూరు : విద్యతోనే ప్రతి ఒక్కరికీ బంగారు భవిష్యత్తు అని స్థానిక జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో యన్యువల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇందులో భాగంగానే నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల్లో అత్యంత ప్రతిభ కనపరిచిన విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. అనంతరం కేక్ కోసి సంబరాలు చేసుకునానరు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు స్వరూపారాణి పాల్గొన్నారు.

'శ్రీ ప్రగతి'లో వందశాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అనంతపురం

'శ్రీ ప్రగతి' పాఠశాల

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక సిండికేట్ నగర్‌లోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వందశాతం ఉతీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ జి.వరదరాజులు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో పి.చక్రి 557, సి.సునీత 556, జి.ఆక్షియేష 550, ఎం.సతీష్ 550, జి.పరిమళ 522, వి.సుశాంత్ 519, ఎన్.మల్లేశ్వరి 505 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. ఇంతటి అత్యుత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి వేసవి సెలవులు

వసతిగృహాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల సందడి

నార్పల : నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభమయ్యాయి. దీంతో వసతి గృహాల్లోని విద్యార్థులను ఇళ్లకు తీసుకెళ్లేందుకు తల్లిదండ్రులు భారీగా తరలిరావడంతో ఆయా వసతి గృహాల వద్ద మంగళవారం సందడి నెలకొంది. ఇందులో భాగంగా నార్పల కస్తూరిబా గాంధీ పాఠశాల వద్ద విద్యార్థులు ఒకరినొకరు వీడ్కోలు చెప్పుకుంటూ తల్లిదండ్రులతో ఇంటి బాట పట్టారు. ఇళ్లకు వెళుతుండటంతో విద్యార్థుల ఆనందాలకు అవదుల్లేకుండా పోయాయి. ఎండను సైతం లెక్కజేయకుండా విద్యార్థులు మూటా...ముళ్ల సర్దుకుని ఎంతో సంబరంగా స్వగ్రామాలకు తరలివెళ్లారు.

ఇళ్లకు వెళ్తున్న విద్యార్థినులు

'రావూస్' ప్రభంజనం

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక ఓబుళదేవనగర్‌లోని రావూస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన వై.తనుశ్రీ 591, ఎస్.హేమచరణ్‌రెడ్డి 584, కె. సాయి హర్షికా భవాని 579, వై.కృష్ణచైతన్యరెడ్డి 577, ఎం.లక్షిత శ్రీరాజ్ 577, పి.శ్రావణి 574 మార్కులు సాధించి స్కూల్ టాపర్స్‌గా నిలిచినట్లు కరస్పాండెంట్ ఎస్.మాధవరావు తెలిపారు. 500 మార్కులకు పైబడి 43 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం సంతోషకరమన్నారు.

'రావూస్' పాఠశాల

'ఆదర్శ స్కూల్ ఆఫ్ లర్నింగ్' విద్యార్థుల హవా

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఆదర్శ స్కూల్ ఆఫ్ లర్నింగ్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తాచాటారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అతి సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. పాఠశాలకు చెందిన సాయి చందన 580, ఆపియా 567, అస్లాం బాషా 558, సోహైల్ 544, మన్సూర్ హుస్సేన్ 542 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు.



అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులు

మహారాజశ్రీ కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO:356/2021
Between:
T.Hariswar ...వాది
V/S
T.Shameer Khan ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమను
To,
T.Shameer Khan S/o T.Rasool Khan, D.No:9/123, C.K.Veedi, Kadiri Town, Sri Sathya Sai Dist.
పై దావా నందు వాది, ప్రతివాది పై ఆయకము బాకీ వసూలు చేయుట కొరకు పై తెలిపిన కోర్టు నందు దావా వేసి వున్నారు. పై దావాలో పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం 29/04/2024 వ తేదిన వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా గాని మీ వకీలు ద్వారా గాని ఉదయం 10:30 గంటలకు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవచ్చును.అట్లు హాజరు కాని యెడల పై దావాలో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:29/04/2024
స్థలం:కదిరి
కె.సి. చంద్రమౌళి, వాదితరుపు వకీలు, ధర్మవరం.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI
O.S. N0.138/2022
Between:
Batta Ranganatha Chowdary ...Plaintiff
And
Batta Chandra Sekhar Naidu & Others ...Defendants
ప్రతివాదికి దావా సమను
To,
1.K.Padmavathi [D4], D/o. K.Narasaiah, W/o.Brahmayya, R/o.D.No.1/84-B, Nagaruru Village, Yadiki Mandal.
2.N.Padmavathi [D8], D/o. N.Srinivasulu W/o.Ramudu, R/o.D.No.1/28, Nagaruru Village, Yadiki Mandal.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 01/05/2024 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.ADENNA, Advocate Ananthapuramu, Cell:9849767246
N.U.DEVANATHA REDDY, Advocate Tadipatri.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI
I.A. No. 277/2022 in O.S. No.138/2022
Between:
Batta Ranganatha Chowdary ...Petitioner/Plaintiff
And
Batta Chandra Sekhar Naidu & Others ...Respondents/Defendants
Notice to Respondents
To,
1.K.Padmavathi [R4], D/o. K.Narasaiah, W/o.Brahmayya, R/o.D.No.1/84-B, Nagaruru Village, Yadiki Mandal.
2.N.Padmavathi [R8], D/o. N.Srinivasulu W/o.Ramudu, R/o.D.No.1/28, Nagaruru Village, Yadiki Mandal.
3.N.Sreedevi [R10], D/o. N.Sreenivasulu, W/o.Venkateswarlu, R/o.D.No.1/28, Nagaruru Village, Yadiki Mandal.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 01/05/2024 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ, లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
G.ADENNA, Advocate Ananthapuramu, Cell:9849767246
N.U.DEVANATHA REDDY, Advocate Tadipatri.

సైకో పాలనను సాగనంపేందుకు ప్రజలు సిద్ధం

నేడు నామినేషన్ మహోత్సవానికి తరలిరండి - అనంతపురం అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

విలేకరులతో మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో సాగుతున్న అరాచక, అవినీతి సైకో పాలనను సాగనంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధమయ్యారని అనంతపురం అర్బన్ నియోజకవర్గం కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో నియోజకవర్గం పరిశీలకుడు రమణారెడ్డి, ఇతర ముఖ్య నేతలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడారు. నేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. నామినేషన్ మహోత్సవం తన విజయానికి తొలి మెట్టు అవుతుందన్నారు. అర్బన్ నియోజకవర్గ కార్యాలయం నుంచి నామినేషన్ ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. రాంనగర్ ఫ్లైఓవర్, జెడ్పీ కార్యాలయం, సప్తగిరి సర్కిల్, ఓల్డ్ టౌన్ మీదుగా ర్యాలీ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తనతో పాటు పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ కూడా భారీ మెజార్టీతో ఇద్దరం గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్ర భవిష్యత్తు, నగరాభివృద్ధి మీ చేతుల్లోనే..
ఎన్నికల ప్రచారంలో దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి

సాధారణ ఎన్నికల్లో మహిళా ఓటర్లు చాలా కీలకమని వారంతా రాష్ట్రంలో, నియోజకవర్గంలో ఎవరూ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందో ఆలోచించి నిర్ణయించి ఓటు వేయాలని అనంతపురం అర్బన్ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె 23, 26వ డివిజన్లలో పర్యటించారు. శారదానగర్, ఫెర్రర్ నగర్, హమాలీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. నగరంలో పరిస్థితులు మారాలంటే దగ్గుపాటికి ఓటు వేయాలని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్ పరీక్షను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జెఎన్‌టియుఎ విసి జివిఆర్ శ్రీనివాసరావు తెలియజేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రూపొందించిన ఎంసెట్ మాదిరి పరీక్ష పోస్టర్లను విసి శ్రీనివాసరావు, రిజిస్ట్రర్ శశిధర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూర్ పరమేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు అందరూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్‌ను రాయాలన్నారు. అనంతపురం నగరంలోని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 29 నుంచి మే 5వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఆన్లైన్‌లో పరీక్ష రాసిన వెంటనే మార్కులు కంప్యూటర్ సిస్టంపై డిస్‌ప్లే అవుతాయన్నారు. పరీక్ష రిజిస్ట్రేషన్ కోసం ఎస్ఎఫ్ఐ అనంతపురం జిల్లా కమిటీ సభ్యులకు ఫోన్ 9052152256, 9347714968 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, భీమేష్, వంశీ, మోహన్, సోము, చంద్ర, గణేష్ పాల్గొన్నారు.

మోడల్ ఎంసెట్ కరపత్రాలను విడుదల చేస్తున్న జెఎన్‌టియు విసి

కౌంటింగ్ కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-హిందూపురం

కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని అధికారులకు జాయింట్ కలెక్టర్, ఆర్ఓ అభిషేక్ కుమార్ ఆదేశించారు. హిందూపురం బిట్స్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న పెనుగొండ, హిందూపురం, మడకశిర, కదిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లపై ముందస్తు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

విద్యార్థిని నిత్యశ్రీని అభినందిస్తున్న కాకతీయ పాఠశాల నిర్వాహకులు

ధర్మవరం పట్టణ టాపర్‌గా 'కాకతీయ' విద్యార్థిని

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

2023-2024 విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని నిత్యశ్రీ 594 మార్కులు సాధించి ధర్మవరం పట్టణం టాపర్‌గా నిలిచింది. మంగళవారం ఆ పాఠశాల యజమాన్యం విద్యార్థిని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలా జయచంద్రారెడ్డి, డైరెక్టర్స్ శెట్టిపి సూర్యప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ, విద్యార్థినితో పాటు తల్లిదండ్రులను కూడా అభినందించారు. విద్యార్థిని తండ్రి రమేష్ చిరు వ్యాపారస్తుడు, ఆమె తల్లి కస్తూరి. ధర్మవరం పట్టణంలో అత్యధిక మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పేదింటి బిడ్డకు 574 మార్కులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఖజానా కనిస్క

2023-24 విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఉషోదయ స్కూల్ విద్యార్థిని ఖజానా కనిస్క 574 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. విద్యార్థిని తల్లిదండ్రులు సాధారణ పేద కుటుంబం. తల్లి ఎస్‌కె.సునంద సిపిఎం కార్యాలయంలో కార్మికురాలిగా పని చేస్తోంది. తండ్రి శివ ప్రసాద్‌రావు కార్మికుడిగా పని చేస్తున్నాడు. తమ కష్టానికి తగిన ఫలితం తమ కుమార్తె ఉత్తమ మార్కులు ఉత్తీర్ణురాలు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థిని ఖజానా కనిష్కను సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అభినందించారు.

ఇండియా వేదిక గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ఇండియా వేదిక బలపరుస్తున్న హిందూపురం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తెలియజేశారు. ఇండియా వేదిక అభ్యర్థి ఇనాయతుల్లాను ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

పోస్టల్ బ్యాలెట్‌కు ప్రత్యేక అవకాశం

పోస్టల్ బ్యాలెట్ కీలకమైన ప్రక్రియ అన్నారు. ఉద్యోగస్తులు వేరే వేరే చోట పనిచేస్తుంటారని, మే 13వ తేదీన పోలింగ్ రోజున ఉద్యోగులు వారి పేరు ఏ పోలింగ్ స్టేషన్లో ఉన్నదో అక్కడ వెళ్లి ఓటు వినియోగించలేకపోవడం వల్ల ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ పద్ధతిని ప్రవేశపెట్టిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సంబంధిత ఉద్యోగులు, సిబ్బంది అందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఫామ్ 12డి హోమ్ ఓటింగ్ వారు వారి ఆప్షన్ ఇవ్వడానికి మంగళవారం చివరి రోజు అన్నారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ కు సంబంధించి ఎలాంటి సందేహం ఉన్న జిల్లా, అసెంబ్లీ స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లకు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలియజేయవచ్చన్నారు. హోమ్ ఓటర్లు 85పిడబ్ల్యూడి, ఎన్నికల విధుల్లో ఉన్న ఓటర్లు ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వర్తిస్తుందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 85 ఏళ్ల పైబడిన ఓటర్లు 9,828 మంది ఉన్నారని, అందులో 611 మంది హోం ఓటింగ్ ను ఎంచుకున్నారన్నారు. పిడబ్ల్యూడి ఓటర్లు 26,097 మంది ఉండగా, 693 మంది హోం ఓటింగ్‌ను ఎంపిక చేసుకున్నారన్నారు. సర్వీస్ ఓటర్లు 2,115 మంది ఉన్నారన్నారు. జిల్లాలో ఎన్నికల విధుల్లో మొత్తం 23,900 మంది ఉండగా, జిల్లాలో ఫామ్ 12 సమర్పించిన వారు 10,582 మంది ఉన్నారన్నారు. ఇతర జిల్లాల నుంచి ఫామ్ 12 ఇచ్చినవారు 888 మంది ఉన్నారని, మొత్తం కలిపి 11,470 మంది ఫామ్ 12 అందజేశారన్నారు. ఎన్నికల్లో అత్యవసర సేవలు అందించే 33 శాఖలకు సంబంధించి 2,681 ఫామ్ 12డి జారీచేయగా, అందులో 651 మంది నుంచి ఫామ్ 12డిని స్వీకరించినట్లు తెలియజేశారు. ఇతర జిల్లాల నుండి ఫారం 12 అందుకోవడానికి ఈ నెల 26వ తేదీ చివరి గడువు అన్నారు. రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ఫేస్ ఎక్స్ఛేంజ్ కు ఏప్రిల్ 28, సెకండ్ ఫేస్ ఎక్స్ఛేంజ్ మే 3వ తేదీ చివరి గడువు అన్నారు. ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వాహణకు చివరి తేదీ మే 8వ తేదీ అన్నారు. రాష్ట్రస్థాయిలో మూడవ ఫేస్ ఎక్స్ఛేంజ్‌కు మే 10 చివరి తేదీ అన్నారు. ఫారమ్ 12డి పంపిణీ, స్వీకరించడానికి షెడ్యూల్ కు సంబంధించి ఈనెల 23వతేదీ చివరి తేదీ అన్నారు. హోమ్ ఓటింగ్ షెడ్యూల్ మే 5న ప్రారంభం అయ్యి 9న ముగిస్తుందన్నారు. డ్రైవర్లు, క్లీనర్లు, వీడియో గ్రాఫర్లకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్లు మే 5వ తేదీ ప్రారంభమై 7వ తేదీన ముగుస్తాయన్నారు. పోలీస్ పర్సనల్స్ కి సంబంధించి మే 6వ తేదీ, మే 8వ తేదీ ఫెసిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర సేవలకు సంబంధించి పోస్టల్ ఓటింగ్ సెంటర్ మే 8, 10వ తేదీన షెడ్యూల్ ఉందన్నారు. పోలింగ్ పర్సనల్స్ కి సంబంధించి రెండో విడత శిక్షణ మే 3, 4వ తేదీన, మూడో విడత శిక్షణ మే 12న నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈవీఎంల కమిషనింగ్‌ను మే 3వ తేదీన, మే 7వ తేదీన షెడ్యూల్ చేయనున్నట్లు తెలియజేశారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డీపీవో ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థి నామినేషన్ దాఖలు

మద్దతుదారులు, అభిమానులను ఉద్దేశించి ప్రసంగించారు. భారతీయ జనతా పార్టీని గద్దె దింపాలంటే ఇండియా వేదిక తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, వైసిపి పార్టీలు బిజెపికి మద్దతు పలకడానికి పోటీ పడుతున్నాయన్నారు. నరేంద్ర మోడీ వచ్చిన పది సంవత్సరాల కాలంలో అంబానీ, ఆదానీ కార్పొరేట్లను పెంచిపోషిస్తూ సాధారణ ప్రజల సమస్యలను గాలికొదిలేశాడన్నారు. రైతు, కార్మిక సమస్యలపై పోరాడే వారిపై ఉక్కుపాదం మోపారన్నారు. ముస్లిం, క్రైస్తవులకు వ్యతిరేకంగా విషప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి కేంద్రంలో బిజెపి వస్తే అంబేద్కర్ రాజ్యాంగం అమల్లో ఉండదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలో బిజెపి, రాష్ట్రంలో దానికి వంతపాడుతున్న టిడిపి, జనసేన, వైసిపి పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతపురం అర్బన్ స్థానం నుంచి ఇండియా వేదిక అభ్యర్థిగా సిపిఐ నుంచి పోటీ చేస్తున్న జాఫర్ కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబులేసు, జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య, అనంత నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రభంజనం

ప్రజాశక్తి - గాండ్లపెంట

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విదార్థులు పది ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు ఆపాఠశాల కరస్పాండెంట్ మహేష్ బాబు తెలిపారు. ఇంగ్లీష్ మీడియం 37 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు.

టీడీపీలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కదిరి అర్బన్

కదిరి రూరల్ కుమ్మరవాండ్ల పల్లి పంచాయతీ హమాలి కాలనీకి చెందిన 20 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసీపీ విడిచి టిడిపిలో చేరాయి. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కందికుంట టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి టిడిపి నాయకులు కృష్ణమోహన్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థి నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కేంద్రమంత్రి విజయ్‌కుమార్‌సింగ్, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్, సినీనటుడు సాయికుమార్, జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శిచిలకం మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కదిరి టౌన్

ప్రజా సంక్షేమ కోసం పనిచేసే టీడీపీ కూటమి అభ్యర్థిని ఆశీర్వదించాలని కూటమి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోదమ్మ ఓటర్లను కోరారు. ఈ మేరకు ఆమె కందికుంటకు మద్దతుగా మంగళవారం కదిరి పట్టణం 33వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరవ రోజు 5 నామినేషన్లు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

హిందూపురం పార్లమెంటు స్థానానికి ఆరవ రోజు 5 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా ఎన్నికల అధికారి అరుణ్‌బాబుకు నామినేషన్లు సమర్పించారు. బీకే పార్థసారథి, ఉబిచర్ల ఈశ్వరమ్మ నామినేషన్లు దాఖలు చేశారు. లేపాక్షి మండలం నాగేపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా ఎస్ రఘునాథ్ రెడ్డి, హిందూపురం మండలం మోతుకుపల్లి ఎం. శ్రీనివాసులు రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. సోషలిస్ట్ యూనిట్ సెంటర్ ఆఫ్ ఇండియా (ఎస్ యు సి ఐ) తరపున అశోక్ నామినేషన్ దాఖలు చేశారు.

'ఉదయ్ కిరణ్' విజయభేరి

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని గుమ్మయగారిపల్లి సమీపాన ఉన్న ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో విజయభేరి మోగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మధు మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన నిత్యశ్రీ 586, శశి వర్ధన్ రెడ్డి, సందన 583, జస్వంత్ రెడ్డి 558 మార్కులు సాధించారన్నారు.

ఐదు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర ఎమ్మెల్యే స్థానానికి మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. వైసీపీ తరపున ఈరలక్కప్ప, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా అంబేద్కర్ రిస్ట్ పార్టీ తరపున హనుమంత రాజు, స్వతంత్ర అభ్యర్థులుగా పవిత్ర, ఆర్ గురుమూర్తి, కరిరంగప్ప నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

వైసిపి అభ్యర్థి నామినేషన్

ప్రజాశక్తి - మడకశిర

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలకప్ప మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు వైసిపి నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు ఎంఎస్. రాజు నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి - మడకశిర

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్. రాజు నామినేషన్ దాఖలు చేయనున్నారని ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ మీడియా కోఆర్డినేటర్ రవికుమార్ తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బికె. పార్థసారథి , నియోజకవర్గ పరిశీలకులు పర్వీన్ తాజ్ తదితరులు హాజరుకానున్నారని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలు మున్సిపాలిటీకి సంబంధించిన కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని వారు కోరారు.

బలిజల అభివృద్ధికి తోడ్పాటు : సవితమ్మ

గోరంట్ల : బలిజల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పెనుగొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అన్నారు. పట్టణంలో ఎస్ఎల్వీ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం మండలంలోని బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి సవితమ్మతో పాటు టిడిపి పెనుగొండ నియోజకవర్గం అబ్జర్వర్ నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ బలిజల అభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తానని ఈ సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపు కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చారిత్రిక పరిశోధకులు మైనాస్వామి, వేణు రాయల్, డాక్టర్ రవితేజ, శ్రీనివాసులు, సర్పంచి నరసింహమూర్తి, కిషోర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

పదిలో మెరిసిన ఎంజెబి విద్యార్థులు

ప్రజాశక్తి - రొద్దం

పది పరీక్షల ఫలితాల్లో మండలంలో మహాత్మ జ్యోతిరావు బాపూలే పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పదవ తరగతిలో 104 మంది విద్యార్థులు ఉండగా అందులో 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అందులో ఏడుగురు విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారు. ప్రతిభా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

పుట్టపర్తిలో ఘనంగా గిరి ప్రదర్శన

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణ కేంద్రంలో సత్యసాయిబాబా భక్తులు ప్రతి పౌర్ణమికి ముందు రోజు నిర్వహించే గిరి ప్రదర్శన మంగళవారం నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణలో భాగంగా ప్రత్యేక రథంలో సత్యసాయి బాబా చిత్రపటాన్ని ఉంచి ఊరేగించారు. ప్రశాంతి నిలయం గణేష్ గేట్ వద్ద నుంచి ఈ గిరి ప్రదర్శన ప్రారంభమై గోకులం, ఎనుములపల్లి గణేష్ సర్కిల్, జానకిరామయ్య పెట్రోల్ బంక్, పెద్ద కమ్మవారిపల్లి చింత తోపు, పట్టణంలోని పెద్ద బజార్ మీదుగా ఏడు కిలోమీటర్లు తిరిగి గణేష్ గేట్ వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో దేశ విదేశీ భక్తులు పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు.

జాబిలికి తెలుగు సాహితీ పురస్కారం

ప్రజాశక్తి -పెనుకొండ

జాబిలి చాంద్ బాషాకు తెలుగు సాహితీ పురస్కారం అందజేశారు. అనంతపురంలోని అనంత కన్వెన్షన్ హాల్ నందు సోమవారం రాత్రి మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన బిక్కి కృష్ణ సాహితీ సమాలోచన కార్యక్రమంలో పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,కళారత్న బిక్కి కష్ణ, డా.డి.వి.రాజగోపాల్,తదితరుల చేతుల మీదుగా జాబిలి చాంద్‌బాషా ఈ పురస్కారం అందుకున్నారు. జాబిలికి తెలుగు సాహితీ పురస్కారం రావడం గర్వకారణమని సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్, ప్రధాన కార్యదర్శి శివన్న, ఎంఆర్ హనుమంతు తదితరులు అన్నారు.

ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి

ప్రజాశక్తి -కదిరి అర్బన్

రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ ఓటర్లను కోరారు. మంగళవారం రూరల్ మండల పరిధిలోని అలీపూర్ తండా, వరిగిరెడ్డి పల్లి, కట్లతండా, వరిగిరెడ్డి పల్లి తండా, కొండమనయునిపాల్యం, యాకాలచెరువు, వై.కొత్తపల్లి, చిగురుమానుతాండ, చవటతండా, గోల్లోళ్ళ చెరువు, ముత్యాల చెరువు గ్రామాలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భూక్యా రాధాకృష్ణనాయక్, మధుసూదన్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

కూలీల ఇంట విద్యా కుసుమాలు

ప్రజాశక్తి - ముదిగుబ్బ

కూలీల కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చారు. స్థానిక కేజీబీవీ పాఠశాలకు చెందిన గౌతమి 585 మార్కులతో మండల టాపరుగా నిలవగా అదే పాఠశాలకు చెందిన యామిని 584 మార్కులతో రెండవ స్థానంలో నిలిచింది, మండల టాపర్ గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు నిలవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల తరపున స్థానిక పీవీఎస్ పాఠశాల విద్యార్థి హర్షిత 584 మార్కులు, శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన భువనేష్ 584 మార్కులు సాధించారు. మండల టాపర్లుగా నిలిచిన గౌతమి, యామిని మండలంలోని మారుమూల గ్రామానికి చెందిన దామానుపల్లికి చెందినవారు. ఈ ఇద్దరు విద్యార్థినుల తండ్రులు గతంలో మృతిచెందాడు. వీరి తల్లులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తూ తమ పిల్లలను చదివిస్తున్నారు. గౌతమి, యామిని తండ్రులు లేని విద్యార్థుల కోటాలో స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యనభ్యసించి మండల టాపర్లుగా నిలవడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇద్దరు విద్యార్థినులను ఎంఇఒలు రమణప్ప, కిరణ్మయి అభినందించారు.

'టిడిపి అభ్యర్థులకు మద్దతు'

ప్రజాశక్తి-పెనుకొండ

తెలుగుదేశం పార్టీ బలపరిచిన కురుబ అభ్యర్థులకు రాష్ట్ర కురుబ సంఘం నాయకులు తమ మద్దతు ప్రకటించారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కురుబ సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కురుబ సామాజికవర్గం నాయకులకు టికెట్లు కేటాయించడం హర్షనీయమన్నారు. తమ సంఘం వారికి మద్దతు ఇస్తుందన్నారు. పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీ.కే. పార్థసారథికి తమ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుల బోరంపల్లి ఆంజనేయులు, నెమలివరం ఈశ్వరయ్య, నాగభూషణ్ రెడ్డి, ప్రసాద్, నాగేంద్ర, రామాంజనేయులు, నరేంద్ర, వెంకటరాముడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షునిగా రాంపురం సర్పంచి

పెనుకొండ మండలం రాంపురం సర్పంచి శ్రీనివాసులును రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షునిగా కురుబ సంఘం నాయకులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపికను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

పది ఫలితాల్లో మెరిసిన నిరుపేద విద్యార్థిని

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థిని ముసరత్ పది ఫలితాల్లో ప్రతిభ కనపర్చింది. ని 592 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం దక్కించుకుంది. విద్యార్థినితండ్రి బాబా ఫక్రుద్దీన్ టాక్సీ డ్రైవర్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తల్లి సాహిద కుట్టు మిషన్ కుడుతూ కుటుంబపోషణకు తనవంతు చేయూతను అందిస్తోంది.

నేడు దుద్దుకుంట నామినేషన్

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మండల టాపర్లకు అభినందన

ప్రజాశక్తి - బత్తలపల్లి


మండల టాపర్ మౌనికను అభినందిస్తున్న ఎంఇఒ,తదితరులు

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బత్తలపల్లి మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులను డిఇఒ మీనాక్షి, ఎంఇఒ సుధాకర్ నాయక్ అభినందించారు. మంగళవారం మండలంలోని రామాపురం జెడ్పీ హైస్కూల్ నందు మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఎంఇఒ మాట్లాడుతూ రామాపురం పాఠశాలలో చదువుకుంటున్న మౌనిక, ప్రియాంక మండల టాపర్లుగా నిలవడం అభినందనీయమన్నారు. అంతేకాక మౌనిక మార్చి నెలలో బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన అంతరాష్ట్రాల జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్‌జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనపర్చిందన్నారు. మౌనిక విద్య, క్రీడాపరంగా పాఠశాలకు వన్నెతెచ్చిందని అన్నారు. అనంతరం విద్యార్థినులను డిఇఒ మీనాక్షితో ఫోన్లో మాట్లాడించారు. ఈసందర్భంగా డిఇఒ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీరాములు, మహమ్మద్, చంద్రశేఖర్, గంగిరెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ శాసనసభ స్థానానికి 5నామినేషన్లు

పెనుకొండ : పెనుకొండ శాసనసభ స్థానానికి మంగళవారం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ. నరేంద్ర, బి. మహేష్, సుగాలి గణేష్ నాయక్ స్వాతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలను అందజేశారు.అదేవిదంగా తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎస్. సవితమ్మ తరపున ఆమె భర్త వెంకటేశ్వరరావు, బీజేపీ నాయకులు రామాంజినేయులు, జనసేన నాయకులు కుమార్ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కురుబ రవి కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఇఒ రమణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జ్ఞాన సాయి పాఠశాలలో మూడవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఇఒతో పాటు పాఠశాల కరస్పాండెంట్ మోహన్ రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

బీసీవై పుట్టపర్తి అసెంబ్లీ అభ్యర్థి నామినేషన్

పుట్టపర్తి రూరల్: భారత చైతన్య యువజన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం అభ్యర్థిగా బాల రామాంజనేయులు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయన తన పార్టీ మద్దతుదారులతో కలసి రిటర్నింగ్ అధికారి భాగ్యరేఖకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

నీటి ప్రాజెక్టులపై విధానాలను ప్రకటించాలి

ప్రజాశక్తి-గుంతకల్లు

ఎన్నికలకు సర్వం సిద్ధమైన రాజకీయ పార్టీలు రాయలసీమలోని నీటి ప్రాజెక్టులపై తమ విధానాలను ప్రకటించాలని జలసాధన సమితి అధ్యక్షులు ఆర్.రాంకుమార్, రాయలసీమ సాగు నీటిసాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప రాయలసీమలో సాగు, తాగునీటి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు ప్రారంభించి 35 ఏళ్లు గడిచినా నేటికీ పూర్తి కాలేదన్నారు. స్వయానా సిఎం జగన్ ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర సందర్భంగా 10వేల క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యం పెంచుతామని, ప్రస్తుత కాలువను 6,500 క్యూసెక్కులకు సమాంతర కాలువ నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఆ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి హెచ్ఎల్సీ, పిఎబిఆర్ ప్రాజెక్టుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉందన్నారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు మళ్లించి, శ్రీశైలం ద్వారా కృష్ణాజలాలు రాయలసీమకు మళ్లించాలని డిమాండ్

జలసాధన సమితి నాయకులు ఆర్.రామ్‌కుమార్, బొజ్జా

మాట్లాడుతున్న జలసాధన సమితి నాయకులు ఆర్.రామ్‌కుమార్, బొజ్జా

చేశారు. నీటి వివాదాల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కొత్త ట్రిబ్యునల్ రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఒపిడిఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, డివిజన్ కమిటీ కార్యదర్శి చిన్నా, జలసాధన సమితి నాయకులు నాగరాజు, యేసురత్నం, పెద్దన్న, రాయలసీమ సాగునీటి సాధన సమితి కర్నూలు జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శివశంకర్‌గౌడ్, డేవిడ్, గౌస్, ఐఎఫ్‌టియు నాయకులు రామాంజనేయులు, జిలాన్, నారాయణ, జానయ్య, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండలో నామినేషన్ వేస్తున్న అభ్యర్థులు

కొనసాగిన నామినేషన్ల పర్వం

వజ్రకరూరు : ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్ తెలిపారు. జై భారత్ నేషనల్ పార్టీ తరుపున ఎర్రన్న గారి రామాంజనేయులు, ఆల్ ఇండియా కిసాన్ జనతా పార్టీ తరుపున కెబి చిన్నక్క, కెబి మోహన్ దాస్, మొలక బాల రామాంజనేయులు స్వతంత్ర అభ్యర్థులుగా, బహుజన సమాజ్ పార్టీ తరుపున తిప్పేస్వామి, వైసిపి తరుపున వై.విశ్వేశ్వరరెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు.

శింగనమల : నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఐదుగురు అభ్యర్థులు మంగళవారం నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీను తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ నుండి కుందనం గౌతమి, టిడిపి నుంచి బండారు శ్రావణిశ్రీ, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నుండి యాట వెంకట సుబ్బన్న, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కె.ఓబులేసు, బాల నరసింహులు నామినేషన్లను దాఖలు చేసినట్లు తెలిపారు.

కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గంలో మంగళవారం ఐదుగురు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారిణి రాణీసుస్మిత తెలిపారు. శెట్టూరు మండలం బసంపల్లి గ్రామానికి చెందిన గంగూరి సురేష్, కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన విశ్వనాథ్, రమేష్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వైసిపి అభ్యర్థి తలారి రంగయ్య తరపున న్యాయవాది హనుమంతురెడ్డి ఓ సెట్ నామినేషన్ దాఖలు చేశారన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ తరపున మద్ద వరదయ్య నామినేషన్ దాఖలు చేసినట్లు ఆర్వో తెలిపారు.

రాయదుర్గం : రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి ఎస్.కరుణకుమారి తెలిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంబి చిన్నప్పయ్య, భారత చైతన్య యువజన పార్టీ తరపున గౌని ప్రతాపరెడ్డి చెరో సెట్, స్వతంత్ర అభ్యర్థులుగా కావలి శ్రీనివాసులు రెండు సెట్లు, కురుబ శ్రీనివాసులు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకూ పది సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయి.

ఎడ్లబండిపై వెళ్లి నామినేషన్

రాయదుర్గం : భారత చైతన్య యువజన పార్టీ తరపున రాయదుర్గం అసెంబ్లీ అభ్యర్థిగా గౌని ప్రతాపరెడ్డి మంగళవారం ఎద్దుల బండిపై వచ్చి నామినేషన్ వేశారు. రాయదుర్గంలోని తన ఇంటి నుంచి ఎద్దుల బండిపై ఊరేగింపుగా వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అధికారిణి కరుణకుమారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఎద్దుల బండిపై నామినేషన్ వేయడానికి వెళుతున్న బిసివై పార్టీ అభ్యర్థి గౌని ప్రతాపరెడ్డి

ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-పామిడి

మండల కేంద్రంలోని 16వ వార్డులో ఎమ్మెల్సీ వై.వెంకటరామిరెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎల్లప్పుడూ అండగా ఉండే ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జానకి రామిరెడ్డి, మంజునాథరెడ్డి, చెన్నకేశవరెడ్డి, బోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జోజోడే కుమార్, నారాయణరెడ్డి, పార్వతీష్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో వైసిపి నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుసేన్ పీరా, డోన్ వైసిపి పరిశీలకుడు కోనా మురళీధర్‌రెడ్డి తోపాటు పలువురు నాయకులు ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, బి.రాజ్‌కుమార్‌రెడ్డి, బి.రమేష్‌రెడ్డి, మర్తాడు అన్సర్, జీపు రమణ, సుంకం రఫీ, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, ఫారూక్, అరవింద్‌బాబు, పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆర్థికసాయం చెక్కు అందజేస్తున్న రమణారెడ్డి

అనంతపురం : కాలేయం సమస్యతో బాధపడుతున్న అనంతపురంలోని బుడ్డప్పనగర్‌లో నివాసం ఉంటున్న అంజికి అమ్మ సంస్థ అధ్యక్షులు రమణారెడ్డి మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. కొరియర్ బాయ్‌గా పని చేస్తున్న అంజి ఆరునెలలుగా కాలేయం సమస్యతో బాధపడుతున్నాడు. ఈనేపథ్యంలో కాలేయం మార్పిడికి సుమారు రూ.15లక్షలు అవసరం అవుతుందని వైద్యులు చెప్పారు. దీంతో ఇప్పటికే అంజి అమ్మ వారికున్న రెండు స్థలం అమ్మి రూ.9లక్షలు సమకూర్చుకున్నారు. మిగిలిన డబ్బుకోసం ఎదురు చూశారు. ఈ తరుణంలో అమ్మ సంస్థ అధ్యక్షులు తరిమెల రమణారెడ్డి ఆశ్రయించగా రూ.3.50లక్షల చెక్కును అందించారు. మిగిలిన సొమ్మును కూడా సంస్థ తరపున దాతల ద్వారా సేకరించి త్వరలో అందచేస్తానని భరోసా ఇచ్చారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని విడపనకల్ మండల పరిధిలోని కనకముక్కల సర్పంచి రామాంజనేయులురెడ్డి, ఎంపిటిసి మల్లికార్జున ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉరవకొండలోని ఆర్అండ్‌బి కార్యాలయంలో జెఇ కావ్యాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరకముక్కల గ్రామం నుంచి విడపనకల్ మండల కేంద్రానికి వెళ్లే రోడ్డుకు రెండువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగిపోయాయన్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 22న సాయంత్రం గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ వద్ద ప్రమాదం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంపచెట్లు తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకముక్కల గ్రామస్తులు గోపాల్, లింగేశ్వర్, రామురెడ్డి, జగదీష్‌రెడ్డి, వడ్డే వెంకటేసులు, నరేందర్‌రెడ్డి, రాజశేఖర్, రామన్న, మహేష్, నగేష్ పాల్గొన్నారు.

నేడు పలువురి నామినేషన్లు

వజ్రకరూరు : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పయ్యావుల కేశవ్ బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అనంతపురం : వైసిపి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బుధవారం నామినేషన్ వేయనున్నట్లు తొపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ స్వగ్రామం తోపుదుర్తి నుంచి ఉదయం 8.30గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుందన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

పెద్దమ్మ, అంకాలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టాపన

పుట్లూరు : మండలంలోని కొండుగారికుంట గ్రామంలో పెద్దమ్మ, అంకాలమ్మ అమ్మవార్ల విగ్రహాలను మంగళవారం ప్రతిష్టించారు. ముందుగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాల సాక్షిగా ప్రతిష్ట చేశారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు.

రాప్తాడు అభ్యర్థిగా 'పోతుల' నామినేషన్

అనంతపురం : రాప్తాడు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోతుల నాగరాజు మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు ఆలోచించి చదువుకున్న విద్యావంతులను అసెంబ్లీకి పంపే బాధ్యత తీసుకోవాలన్నారు. లేకపోతే రెండు కుటుంబాల ఆధిపత్య పోరులో మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ ఎన్నికల్లో వారిద్దరినీ ఓడించి ఇంటికి పరిమితం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నామినేషన్ వేస్తున్న పోతుల నాగరాజు

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో మహిళ మృతి

కమలమ్మ (పాతచిత్రం)

అనంతపురం : గుంతకల్లు మండల పరిధిలోని కదిరిపల్లి గ్రామానికి చెందిన కమలమ్మ (40) మంగళవారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. కమలమ్మ ఉదయం స్నానానికి అని బాత్రూంలోకి వెళ్లిందన్నారు. రెండు నిమిషాల తర్వాత బాత్రూంలో పెద్దగా కింద పడ్డ శబ్దం రావడంతో ఆమె భర్త రాజన్న వెళ్లి భార్యను పిలిచాడు. అయితే లోపల నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో బాత్రూం గడియను విరగ్గొట్టి చూడగా ఆమె అర్ధనగ్నంగా పడి ఉందన్నారు. ఇంటి పక్కన ఉన్న మహిళ ఆమెపై చీర కప్పడానికి తీసుకోబోతుండగా అక్కడ ఉన్న ఇనుప కడ్డీ షాక్ కొట్టిందన్నారు. దీంతో కరెంట్ షాక్ తగిలి పడిపోయినట్లుగా గ్రహించి ఇంటి లోపలికి తీసుకెళ్లామన్నారు. అయితే అప్పటికే మృతిచెందిందన్నారు. మృతురాలికి మూడేళ్ల కూతురు, 8ఏళ్ల కుమారుడు ఉన్నారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి : మండలంలోని బసినేపల్లి గ్రామానికి చెందిన మహిళ మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రామాంజనమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేది. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ నయంకాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన రామాంజనమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషద్రావకం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

అరటితోట దగ్ధం

నార్పల : మండల పరిధిలోని దుగుమర్రిలో రైతు కుల్లాయప్పకు చెందిన 11వేల అరటి చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. వీటితోపాటు సుమారు 8 ఎకరాల్లో అరటి చెట్లు, డ్రిప్ పరికరాలు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. దీంతో సుమారు రూ.10 లక్షల వరకూ నష్టం వాటిల్లిందని బాధిత రైతు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

గడ్డివామికి నిప్పు

బుక్కరాయసముద్రం : మండలంలోని పసలూరు గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివామికి నిప్పు పెట్టడంతో దాదాపు రూ.50 వేలు ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతు సి.రత్నమ్మ, భర్త సిఎన్.పెద్దన్న ఆవేదన వ్యక్తం చేశారు. అసలే ఎండాకాలం గడ్డి లేని పరిస్థితిల్లో వామికి నిప్పు పెట్టడంతో పశువులకు గడ్డి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం ఆదుకుని గడ్డిని ఇప్పించాలని కోరారు.

జూదరులు అరెస్టు

కళ్యాణదుర్గం : మండల పరిధిలోని బట్టువానుపల్లి గ్రామ శివారుల్లో మంగళవారం జూద కేంద్రంపై దాడి చేసినట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. పక్కాగా అందిన సమాచారం మేరకు.. రూరల్ పోలీసులు జూదకేంద్రంపై దాడి చేసి 10మంది జూదరులను అరెస్టు చేసి రూ.87,270 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బెలుగుప్ప : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఒ సుబ్బరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మౌలిక వసతులపై సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి.మల్లారెడ్డి, ఎస్ఐ శివ, విస్తరణాధికారి మాధవరెడ్డి, మండల వ్యవసాయాధికారి పృథ్వీసాగర్, అసిస్టెంట్ ఇంజనీరింగ్ శివారెడ్డి, రెవెన్యూ అధికారి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించాలి

ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

జగన్ అధికారంలోకి వచ్చాక అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం విడపనకల్ మండల పరిధిలోని కడదరబెంచి, ఎన్.తిమ్మాపురం, గడేకల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, జనసేన, టిడిపి పార్టీలు కేవలం అధికారం కోసం ఉమ్మడిగా పోటీ చేస్తున్నాయే తప్ప ప్రజల సంక్షేమం కోసం కాదన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఏనాడూ పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. నేడు ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ఎలాగైనా అధికారం దక్కించుకోవాలన్న దురాలోచనతో మరోసారి మోసపూరిత హామీలు ఇస్తూ ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శించారు. వారి మాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మి మోసపోవద్దని సూచించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన సిఎం జగన్ పేదల తలరాతలను మార్చారని గుర్తుచేశారు. విద్య, వైద్యరంగంతో పాటు మహిళ, రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. పేదలందరికీ పారదర్శకంగా పథకాలు అంది, వారి జీవితాలు మరింత మెరుగుపడాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ గెలవడం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. కావున నిత్యం అందుబాటులో ఉంటున్న తనతోపాటు ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా విడపనకల్లు మండలం హావళిగి గ్రామంలో వెలసిన జంబులింగేశ్వరస్వామి ఆలయంలో వై.విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి విభాగం జిల్లా అధ్యక్షులు వీరన్న, ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, జెసిఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచులు దేవరాజు, సుశీల ఉమాశంకర్, నాయకులు ఓబులేసు, సోమనాథ్‌రెడ్డి, చెన్నారెడ్డి, లాయర్ శ్రీనివాసులు, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి..అండగా ఉంటా..

టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్

జయరామ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

'ఒక్కసారి నన్ను ఆశీర్వదించండి.. నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలతో పాటు గుత్తి, పామిడి పట్టణాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని యంగన్నపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా సర్పంచి పి.భరత్‌కుమార్, టిడిపి నాయకులు నారాయణ రావు ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో సమస్యలతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఏ గ్రామంలో చూసిన తాగునీరు, డ్రెయినేజీ సమస్య నెలకొందన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఊటకల్లు, బేతాపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మనూరు నారాయణ, కెసి.హరి, డాక్టర్ పత్తి హిమబిందు, రామచంద్రయాదవ్, చిన్నరెడ్డియాదవ్, ఎంకె.చౌదరి, ఎన్.కేశవ నాయుడు, రవితేజ, నారాయణ స్వామి, బర్దివలి, కోనంకి కృష్ణ, శ్రీనివాస్‌చౌదరి, శ్రీకాంత్‌చౌదరి, బోర్‌వెల్ నాగరాజు, పిల్లెల్లి కృష్ణయ్య, డాక్టర్ వి.నాగేంద్ర, న్యాయవాది సోము, కరిడికొండ సూరి, ప్రభాకర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులతో గుమ్మనూరు ఈశ్వర్ సమావేశం

పామిడి : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ ఆదేశాల మేరకు ఆయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణ, మండల టిడిపి శ్రేణులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న తక్కువ రోజుల్లోనే టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ 6 పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకుందాం : బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-శింగనమల

వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుందామని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రాచేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డేగల కృష్ణమూర్తి, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, మారుతీనాయుడు, శాలిని, గుత్తా ఆదినారాయణ, అమృత, చితంబరిదొర, మాసుల చంద్రమోహన్, సుధీర్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, చిదానందనాయుడు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని అమ్మవారిపేట, రేకులకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి టిడిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసానాయుడు, నాయకులు రామలింగారెడ్డి, పసుపల హనుమంతురెడ్డి, అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం మండలంలో కండువా కప్పుతున్న బండారు శ్రావణిశ్రీ

నేడు నామినేషన్‌కు తరలిరండి

అనంతపురం : నేడు జరిగే నామినేషన్ కార్యక్రమానికి పార్టీ నాయకులు, శ్రేణులు భారీగా తరలిరావాలని వైసిపి ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9 గంటలకు అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు

ప్రజాశక్తి-శింగనమల

సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసి ఓటేయాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు కోరారు. మంగళవారం గార్లదిన్నె మండలంలోని జంబులదిన్నె, జమ్ములదిన్నె కొట్టాల, ఓబులాపురం, తలగాచుపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలన్నీ గల్లంతవుతాయన్నారు. కావున ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, వైసిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వై.నారాయణరెడ్డి, మండల కన్వీనర్ నరేందర్‌రెడ్డి, ఎంపిపి వెంకట్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు అందజేస్తున్న వైసిపి నాయకులు

నిరుద్యోగులకు బాసటగా "శ్రీధర్స్ సిసిఇ"

ఉద్యోగం సాధించిన యువతీయువకులతో శ్రీధర్స్ నిర్వాహకులు, తల్లిదండ్రులు

అనంత విద్యా కిరణంగా పలువురి ప్రశంస

వేలాది మందిని ఉద్యోగులుగా తీర్చిదిద్దిన శిక్షణా సంస్థ

శ్రీధర్స్ సిసిఇ శిక్షణ సంస్థ అధినేతలు శేషు కుమార్, అరవింద్ కుమార్

శ్రీధర్స్‌లో శిక్షణ తీసుకని ఉద్యోగం సాధించిన యువకులు

ప్రజాశక్తి అనంతపురం

సుదీర్ఘకాలంగా నిరుద్యోగ యువతకు ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ రంగసంస్థల్లో ఉద్యోగాలను కల్పించే విధంగా శిక్షణ అందించి తీర్చిదిద్దుతూ కరువుసీమలో ఒక పరిశ్రమలా అందరి మన్ననలు పొందుతున్న ఏకైక కాంపిటీటివ్ శిక్షణ సంస్థగా శ్రీధర్స్ సిసిఇ సంస్థ ముందుకు సాగుతోంది. ఇటీవల శ్రీధర్స్ సిసిఇ సంస్థ 2024 సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థుల తల్లిదండ్రులు, అభ్యర్థులు వారి అభిప్రాయాలు, శ్రీధర్స్ అందించిన తోడ్పాటును వివరించారు. శ్రీధర్స్ బ్యాంకు, ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థల్లో తమ పిల్లలకు ఉద్యోగాలు వచ్చేలా శిక్షణ ఇచ్చి జీవితాలను బాగు చేశారంటూ తెలియజేశారు.

ఆశలను నిజం చేసేలా శిక్షణ

శ్రీధర్ సంస్థ డైరెక్టర్ శేషు కుమార్

మూడు దశాబ్దాలుగా శ్రీధర్ సిసిఇ సంస్థ జిల్లాతో పాటు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉద్యోగ ఆశయాలను తీర్చిదిద్దేలా శిక్షణ ఇస్తోందని శ్రీధర్ సంస్థ డైరెక్టర్ శేషు కుమార్ తెలిపారు. ఈ ఏడాది నోటిఫికేషన్లో రాష్ట్రవ్యాప్తంగా 3074 మంది అభ్యర్థులకు బ్యాంకు ఉద్యోగాలను అందించిన ఏకైక విద్యా శిక్షణ సంస్థ శ్రీధర్ సిసిఈ అన్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే సుమారుగా 300 మంది అభ్యర్థులు ఎంపిక కావటం సంతృప్తిని కలిగిస్తోందని తెలిపారు. తమ విద్యా సంస్థ ప్రణాళికా బద్ధంగా ప్రాక్టికల్ పరంగా అభ్యర్థులను గైడ్ చేస్తూ నాణ్యమైన మెటీరియల్‌ను అందిస్తూ ఆధునిక సౌకర్యాలతో కూడిన ల్యాబ్ సౌకర్యాల ద్వారా విద్యార్థులను క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా ఉద్యోగం పొందే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది వందలాదిమంది విద్యార్థులు బ్యాంక్, పోలీసు, ఇతర పోటీ పరీక్షల్లో పాల్గొని ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలియజేశారు. భవిష్యత్తులోనూ శ్రీధర్ సిసిఈ సంస్థ ద్వారా వేలాదిమంది అభ్యర్థులను తయారు చేయటం తమ లక్ష్యం అన్నారు. శ్రీధర్స్‌ను విజయవంతంగా నడపడంలో తమ సోదరుడు అరవింద్ కృషి ఉందన్నారు. సీసీఈ సిబ్బంది ఈ ఫలితాలకు మూలస్తంభాలుగా నిలుస్తారన్నారు. భవిష్యత్తులోనే ఇదే విధమైన అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామన్నారు.

ఎమ్మెస్సీ పూర్తిచేసినా

ఎమ్మెస్సీ పూర్తి అయ్యింది. అనుకున్న ఉద్యోగాలు రాలేదు. బ్యాంకింగ్ రంగంలో అయినా పట్టు సాధించాలని అనుకున్నాను. కుటుంబం తగిన ప్రోత్సాహం ఇవ్వడంతో శ్రీధర్స్‌లో చేరాను. రెండు సంవత్సరాలు తీసుకున్న శిక్షణ ఫలితంగా బ్యాంకు ఉద్యోగం పొందాను.

మేఘన,
బళ్లారి.

లక్ష్యం దిశగా అడుగులు...

మా కుటుంబంలో ఎవరూ పెద్దగా చదువుకోలేదు. అయినా నా తల్లిదండ్రులు చదువుకునేందుకు ప్రోత్సహం అందించారు. అందులో భాగంగా శ్రీధర్స్‌లో శిక్షణ తీసుకున్నాను. అనుకున్న లక్ష్యం మేరకు బ్యాంకు ఉద్యోగం పొందాను. ఇందులో శ్రీధర్స్ ఇచ్చిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిది.

రాఘవయ్య,
ఆవులదిబ్బయ్య పల్లి, తాడిపత్రి మండలం.

కూలి పనులు చేసి చదివించారు..

తమది పావగడ పక్కన పెద్దపల్లి గ్రామం. తల్లితండ్రులు కూలి పనులు చేసి చదివించారు. ఉద్యోగం కోసం శ్రీధర్ సిసిఇ బ్యాంకు రంగంలో అందిస్తున్న శిక్షణ గురించి తెలుసుకుని అందులో చేరాను. ప్రస్తుతం కర్నాటక బ్యాంకులో నాకు ఉద్యోగం వచ్చింది. తల్లితండ్రుల కోరిక, నా ఆశయానికి శ్రీధర్ తోడుగా నిలిచ్చింది.

రాధమ్మ, పెద్దపల్లి గ్రామం, పావగడ తాలూకా.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
బుధవారం 24 ఏప్రిల్ 2024



కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు

ఓటు అభ్యర్థిస్తున్న మధుసూదన్‌రెడ్డి

ప్రచార సభలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

ప్రజాశక్తి - బుక్కపట్నం

కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర, దేశ భవిష్యత్తు సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రాయన పల్లి గ్రామంలో సిపిఎం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమవుతుందని అన్నారు. టిడిపి, వైసిపి ప్రభుత్వాల హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు వాసుదేవ రెడ్డి, బాబు, సంతోష్ రెడ్డి, శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి, సిపిఎం సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో గెలిపించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందని సిడబ్ల్యుసి మెంబర్, మాజీ మంత్రి రఘువీరారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని సి కొడిగేపల్లి, తడకలపల్లి, కల్లుమరి, బుడ్డయ్యపాలెం, వైబిహళ్లి తదితర గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్‌తో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందలపల్లి నాగరాజు, మంజునాథ్ బాబు, దొడ్డయ్య, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం : పల్లె

ప్రజాశక్తి - ఓబుళదేవర చెరువు

వైసిపి పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొండకమర్లలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కొండకమర్ల పంచాయతీలో వైసీపీ యువనేత రాష్ట్ర నాయకుడు ఎద్దుల ప్రమోద్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 కుటుంబాలు పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి మాజీ మంత్రితో పాటు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్, టిడిపి నాయకుడు రెస్కో మాజీ చైర్మన్ లాయర్ రాజశేఖర్ మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి లు టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు గ్రామంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి గాలి వీస్తోందనీ ఈ ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర, పీట్ల సుధాకర్, అంజినప్ప, మండోజి ఆరిఫ్ ఖాన్, నిజాం, రేణుక బాయ్, శంకర్ రెడ్డి, సౌది నాగరాజు, డాక్టర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి చేరిన వారితో పల్లె రఘునాథరెడ్డి

నల్లమాడ : ప్రజల తలరాత మార్చే ఎన్నికలు ఇవి అని వైసీపీనీ ఓడించి టీడీపీనీ గెలిపించాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె తన భర్త యువ నేత పల్లె క్రిష్ణ కిషోర్ రెడ్డిలతో కలసి మంగళవారం నల్లమాడ మండలం రెడ్డి పల్లి పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వీరి ప్రచారానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. టిడిపి తీసుకొచ్చిన మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలని గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కుదేలవుతున్న కూటమి నాయకులు : దుద్దుకుంట

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

ఫ్యాను ప్రభంజనానికి కూటమి నాయకులు కుదేలవుతున్నారని పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అన్నారు. పుట్టపర్తి రూరల్ మండలంలోని బొంతల పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య 150 కుటుంబాలతో కలిసి పుట్టపర్తి శాసనసభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. ఈశ్వరయ్య, ఈశ్వరమ్మ, గంగులప్ప, చంద్రశేఖర్, రామచంద్ర, నారాయణ, నాగప్ప, కుల్లయప్ప, వెంకటరామమ్మ, జయమ్మ, కిష్టయ్య, శ్రీను, నాగభూషణ, చెన్నకేశవులు, సుశీలమ్మ తదితరులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మరోసారి వైసీపీ జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సైకిల్ మునిగిపోయిన పడవ కంటే దారుణమైన పరిస్థితుల్లో ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత ప్రయోజనాల కోసమే 'కోటి' రాజీనామా

బీసీ సంఘాల నాయకులు

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఏపీ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్ బాబు తన సొంత ప్రయోజనాలు కోసమే వైసిపికి రాజీనామా చేశారని పలు బీసీ సంఘాల నాయకులు విమర్శించారు. మంగళవారం బత్తలపల్లిలోని వైసిపి కార్యాలయంలో కురుబ సంఘం నాయకులు కమతం ఈశ్వరయ్య, బండి వీరనారప్ప, బ్యాళ్ల పెడయ్య, సామాల రమేష్, విల్లే సూరీ, కౌంకా గాంధీ, వాల్మీకి సంఘం నాయకులు బోయ సాంబ, మైనార్టీ సంఘం నాయకులు కరీంసాబ్ తదితరులు విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో రాష్ట్ర, జిల్లా, మండలస్థాయిలో పార్టీ పదవులు అనుభవించిన కోటి కుటుంబం వైసిపికి వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. స్వార్థంతో కండువా మార్చినంత మాత్రానా తామందరూ కండువా మార్చాలా? అని వారు ప్రశ్నించారు. పార్టీకి రాజీనామా చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని విమర్శించడం సరికాదన్నారు. వైసిపి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఒకసారి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో కురులు సంఘం నాయకులు బండి నాగభూషణ. కప్పల నాగన్న, రప్పల పెద్దప్ప, బిల్లే వెంకటనారాయణ. పామాల నాగభూషణ, సొంతం నారాయణస్వామి, బిల్లే పాతలయ్య, గవ్వల రమేష్, రమణ, ఆర్వేటి నాగరాజు, లింగమయ్య, కుంటాల తాము, వాల్మీకి సంఘం నాయకులు ముపూరు వెంగన్న, మందం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జగన్ దుర్మార్గ పాలనను ఓటుతో ఓడిద్దాం : బికె

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జగన్ దుర్మార్గమైన పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలని టిడిపి పార్లమెంట్ అభ్యర్థి బికే పార్థసారథి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ లో ఆయన నామినేషన్ దాఖలుచేశారు. సాయిఆరామం నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ర్యాలీగా వెళ్లి తన నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం పార్థసారథి విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ఒక హిట్లర్ లా నియంత పాలన చేశాడని విమర్శించారు. ఆయన పాలనలో ప్రతినెలా ఉద్యోగులు వేతనాలకోసం ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. రూ. 13 లక్షల కోట్లు అప్పు చేసిన జగన్ పెండింగ్ ప్రాజెక్టులు ఒకటి కూడా పూర్తి చేయలేదన్నారు. రాయలసీమ ద్రోహిగా జగన్ చరిత్రలో మిగిలిపోతాడన్నారు. అన్ని వర్గాలను నాశనం చేసిన జగన్ పాలనకు చరమగీతం పాడాలని బికె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ టిడిపి అభ్యర్థి సవితమ్మ, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ జడ్పీ చైర్మన్ పూలనాగరాజు, సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

స్థానిక నాయకులతో బికె. పార్థసారథి

మతోన్మాదాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు సరికాదు : కందికుంట

ప్రజాశక్తి - కదిరి టౌన్

ఎన్నికలలో లబ్ధి కోసమే కులాల్ని మతాన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఇది సరికాదని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం కదిరి రూరల్ మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ కుల మతాలు మధ్య రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు . హిందూ, ముస్లింలు బాగుండాలనే ఆలోచన వైసిపికి లేదన్నారు. ఈ విషయంపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కందికుంట

బలహీన వర్గాల అభివృద్ధే టిడిపి లక్ష్యం

ప్రజాశక్తి - లేపాక్షి

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే టిడిపి లక్ష్యమని టిడిపి హిందూపురం ఎమ్మెల్యే అభ్యర్థి, సినీనటులు నందమూరి బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని కల్లూరు, కొండూరు, నాయనపల్లి, బిసలమనేపల్లి, లేపాక్షి పంచాయతీలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి చేసిన కృషిని వివరించారు. వైసిపి హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి టిడిపి ప్రభుత్వం అవసరమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయప్ప, లలితమ్మ, ఆనంద్ కుమార్, రవి, అభి, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ

రాష్ట్రంలో తాడిపత్రి పేరు చెబితే గుర్తు పట్టని వారు ఎవరూ ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే తాడిపత్రికి అంతటి పేరుంది. అభివృద్ధిలో అయినా, అలజడిలో అయినా ఈ ప్రాంతానికి ప్రత్యేకత ఉంటుంది. జిల్లాలో అన్ని ప్రాంతాలకు భిన్నంగా ఉండే తాడిపత్రిలో రాజకీయం రసవత్తరంగా ఉంటుంది. ఈ ప్రాంతానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడానికి జెసి సోదరులే కారణం అని అక్కడి ప్రజలు చెబుతుంటారు. అందుకు అనుగుణంగానే వారు వరుస విజయాలనూ సాధించారు. జెసి.దివాకర్‌రెడ్డి ఎన్నికల్లోకి రాకముందు తాడిపత్రి నుంచి ప్రముఖ న్యాయవాది చల్లా సుబ్బరాయుడు నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తర్వాత జెసి.దివాకర్‌రెడ్డి వరుసగా ఆరు సార్లు గెలిచి, డబుల్ హ్యాట్రిక్ సాధించిన ఏకైక ఎమ్మెల్యేగా రాష్ట్రంలో నిలిచారు. 2019 ఎన్నికల్లో వైసిపి తరపున పెద్దారెడ్డి విజయం సాధించారు.

ప్రజాశక్తి-తాడిపత్రి

సంచలనాల కేంద్రం తాడిపత్రి

- ◆ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు ఉన్న నియోజకవర్గం
- ◆ కొనసాగిన జెసి సోదరుల హవా
- ◆ తాడిపత్రిలో 10 సార్లు గెలిచిన కాంగ్రెస్
- ◆ రాష్ట్ర విభజనతో ఆ పార్టీ మాయం

తాడిపత్రి పట్టణ సర్కిల్ ప్రాంతం

తాడిపత్రిలో 2014 ముందు వరకు ఉన్న రాజకీయం రాష్ట్ర విభజన తర్వాత ఒక్కసారిగా మారింది. ఈ ప్రాంతంలో జెసి సోదరులు 35 సంవత్సరాలుగా ఏకధాటిగా వరుస విజయాలను సొంతం చేసుకున్నారు. తాడిపత్రి నియోజకవర్గం నుంచి జెసి దివాకర్ రెడ్డి డబుల్ హ్యాట్రిక్ సాధించి రాష్ట్రంలోనే అత్యధిక సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆరుసార్లు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగానూ పని చేశారు. 2014లో మారిన రాజకీయ సమీకరణ దృష్ట్యా జెసి సోదరులు కాంగ్రెస్‌ను వీడి టిడిపిలో చేరారు. టిడిపిలో చేరినా వారి విజయాలు మాత్రం ఆగలేదు. జెసి.దివాకర్‌రెడ్డి అనంతపురం ఎంపీగా గెలవగా, జెసి.ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వారి వారసులు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అనంతపురం పార్లమెంట్ నుంచి జెసి.దివాకర్‌రెడ్డి కుమారుడు జెసి.పవన్‌రెడ్డి, తాడిపత్రి నుంచి జెసి.ప్రభాకర్ రెడ్డి తనయుడు జెసి.అస్మిత్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. 2024 ఎన్నికల్లో టిడిపి తరపున జేసీ అస్మిత్‌రెడ్డి, వైసిపి తరపున సిటింగ్ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఎన్నికల బరిలో నిలిచారు.

ప్రారంభంలో చల్లా సుబ్బారాయుడుదే హవా

జెసి సోదరులు రాక ముందు తాడిపత్రి అసెంబ్లీ ఎన్నికల్లో చల్లా సుబ్బారాయుడు హవా సాగించారు. నాలుగు పర్యాయాలు ఈయన తాడిపత్రి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత 1952లో తాడిపత్రికి జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జేసీ.నాగిరెడ్డి బరిలో దిగగా ఎంపీపీ పార్టీ తరపున న్యాయవాది చల్లా సుబ్బరాయుడు పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో సుబ్బరాయుడు 1421 ఓట్ల స్వల్ప ఓట్ల మెజార్టీతో జెసి.నాగిరెడ్డిపై గెలుపొందారు. 1957లో జరిగిన ఎన్నికల్లో ప్రజాపార్టీ అభ్యర్థి కులశేఖర్‌రెడ్డి చేతిలో చల్లా సుబ్బారాయుడు ఓటమిపాలయ్యారు. తర్వాత 1962, 1967, 1972లో చల్లా సుబ్బారాయుడు మూడు సార్లు గెలిచారు. ఆ సమయంలో సుబ్బరాయుడు రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగానూ పనిచేశారు. 1978లో కాంగ్రెస్ పార్టీ తరపున వెంకటరెడ్డి సమీప జనతా పార్టీ అభ్యర్థి కేశవరెడ్డిపై విజయం సాధించారు. తాడిపత్రికి 15 సార్లు ఎన్నికలు జరగ్గా కాంగ్రెస్ పది, టిడిపి రెండు, కెఎంపిపి ఒకటి, ఇండిపెంట్ ఒక సారి, వైసిపి అభ్యర్థి ఒకసారి నెగ్గారు. ఇందులో చల్లా సుబ్బరాయుడు నాలుగు సార్లు గెలుపొంది పివి.నరసింహారావు, జలగం క్యాబినెట్‌లలో మంత్రిగా పని చేశారు. ఇక జెసి.దివాకర్‌రెడ్డి ఆరు సార్లు గెలిచి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్.రాజశేఖర్‌రెడ్డి క్యాబినెట్‌లో మంత్రిగా పని చేశారు. ఇదే నియజకవర్గం నుంచి జెసి.దివాకర్‌రెడ్డి తండ్రి జెసి.నాగిరెడ్డి ఒక సారి రాజ్యసభ సభ్యునిగా పని చేశారు.

జెసి.ప్రభాకర్‌రెడ్డి

జెసి రాకతో వరుస విజయాలు

1985 నుంచి జెసి.దివాకర్‌రెడ్డి తాడిపత్రి నుంచి వరుస విజయాలు సాధించారు. 1985లో జరిగిన ఎన్నికల్లో జెసి.దివాకర్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి టిడిపి అభ్యర్థి చంద్రరెడ్డిపై తొలి విజయం సాధించారు. 1989, 1994, 1999లో టిడిపి అభ్యర్థి పేరం నాగిరెడ్డిపై విజయం సాధించారు. 2004లో టిడిపి అధిష్టానం పేరం నాగిరెడ్డికి బదులుగా తిమ్మంపల్లి సూర్య ప్రతాపరెడ్డిని ఎన్నికల బరిలో నిలిపింది. ఈ ఎన్నికల్లోనూ జేసీ.దివాకర్ రెడ్డి గెలుపొందారు. 2009లో మరో సారి పేరం నాగిరెడ్డిపై గెలిచారు. 2014లో జేసీ దివాకర్‌రెడ్డి సోదరుడు జేసీ ప్రభాకర్‌రెడ్డి టిడిపి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2019లో జేసీ ప్రభాకర్‌రెడ్డి కుమారుడు జేసీ అస్మిత్‌రెడ్డి వైసిపి అభ్యర్థి పెద్దారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.

నాడు ఫ్యాక్షన్.. నేడు అభివద్ధి

గత 10 సంవత్సరాల క్రితం తాడిపత్రి పేరు చెబితే ఫ్యాక్షన్ గుర్తుకు వచ్చేది. అప్పట్లో ముఠాకక్షలు, గొడవలు జరిగేవి. ఫ్యాక్షన్ గొడవల్లో ఎంతోమంది ప్రాణాలు, ఆస్తులను కోల్పోయారు. 15 సంవత్సరాలుగా పరిస్థితుల్లో మార్పులు వచ్చాయి. రాష్ట్రంలో అభివృద్ధికి నమూనాగా తాడిపత్రిని మార్చేలా జెసి సోదరులు ముందుకు సాగారు. ప్రస్తుతం అభివృద్ధి చెందిన తాడిపత్రి పట్టణానికి, పదేళ్ల క్రితం పట్టణానికి చాలా తేడా ఉందని అక్కడి ప్రజలు చెబుతుంటారు. దేశంలోనే నెంబర్-1 మున్సిపాలిటీగా తాడిపత్రికి పలు అవార్డులూ దక్కాయి.

పది సార్లు కాంగ్రెస్ గెలుపు

తాడిపత్రి నియోజకవర్గం శాసనసభ ఎన్నికల్లో పది పర్యాయాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్‌కు కేరాఫ్‌గా తాడిపత్రి నిలిచింది. ఎన్టీ.రామారావు ప్రభంజనంలో సైతం తాడిపత్రిలో కాంగ్రెస్ అభ్యర్థులు సునాయాసంగా గెలుపొందారు. చల్లా సుబ్బారాయుడు నాలుగు సార్లు, జెసి దివాకర్ రెడ్డి వరుసగా ఆరుసార్లు కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. కాంగ్రెస్ హాయంలో వీరిద్దరూ మంత్రులుగానూ పని చేశారు. నియోజకవర్గంలో తిరుగులేని బావుటా ఎగరవేసిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర విభజనతో గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఈ సారీ అదే పోటీ

2019 శాసనసభ ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గంలో టిడిపి, వైసిపి తరపున పోటీలో ఉన్న అభ్యర్థులే 2014 ఎన్నికల బరిలో ఉన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా జేసీ అస్మిత్‌రెడ్డి, వైసిపి తరపున కేతిరెడ్డి పెద్దారెడ్డిలు పోటీలో నిలిచారు. గెలుపు కోసం ఎవరికి వారుగా వ్యూహాత్మకంగా ప్రచారాలు ముమ్మరం చేస్తున్నారు. ఈనేపథ్యంలో 2024 ఎన్నికల్లో గెలుపు ఎవరిని వరిస్తుందన్న దానిపై తాడిపత్రితో పాటు జిల్లా ప్రజలు అందరూ ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు.

జెసి.అస్మిత్‌రెడ్డి

కె.పెద్దారెడ్డి

తాడిపత్రి నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు

సం॥	గెలిచిన అభర్థి	పార్టీ	ప్రత్యర్థి	అధిక్యం
1952	చల్లా సుబ్బరాయుడు	కెఎంపిపి	జెసి.నాగిరెడ్డి	1421
1957	చల్లా సుబ్బరాయుడు	కాంగ్రెస్	విఎ.రెడ్డి	6331
1962	కులశేఖర్‌రెడ్డి	స్వతంత్రం	చల్లా సుబ్బరాయుడు	5709
1967	చల్లా సుబ్బరాయుడు	కాంగ్రెస్	వికె.ఓబిరెడ్డి	3703
1972	చల్లా సుబ్బరాయుడు	కాంగ్రెస్	ఎం.కేశవరెడ్డి	7911
1978	దిద్దేకుంట వెంకటరెడ్డి	కాంగ్రెస్	ఎం.కేశవరెడ్డి	5513
1983	ఎం.కేశవరెడ్డి	టిడిపి	జెసి.దివాకర్‌రెడ్డి	11,112
1985	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	బి.రామచంద్రారెడ్డి	11484
1989	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	పేరంనాగిరెడ్డి	1219
1994	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	పేరం నాగిరెడ్డి	23227
1999	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	పేరం నాగిరెడ్డి	4043
2004	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	కె.సూర్యప్రతాప్‌రెడ్డి	7873
2009	జేసీ దివాకర్‌రెడ్డి	కాంగ్రెస్	పేరం నాగిరెడ్డి	6955
2014	జేసీ ప్రభాకర్‌రెడ్డి	టిడిపి	వి.రామిరెడ్డి	21773
2019	కె. పెద్దారెడ్డి	వైసిపి	జేసి అస్మిత్‌రెడ్డి	7511